ప్రజాశక్తి

శనివారం 29 నవంబర్ 2025 | 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మలివిడతకు వేగంగా అడుగులు

- తొలిదశలో 16,666 ఎకరాల సమీకరణకు మంత్రివర్గం ఆమోదం
- త్వరలో నోటిఫికేషన్‌కు అధికారుల కసరత్తు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని విస్తరణలో భాగంగా మలి విడత భూ సమీకరణకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు శుక్రవారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో మలివిడతలోనే తొలుత 16,666 ఎకరాల సమీకరణకు ఆమోదం తెలిపారు. ప్రధానంగా ఎర్రబాలెం నుంచి నంబూరు వరకు ఏర్పాటు కానున్న అమరావతి రైల్వే లైను, వడ్డమాను వద్ద ప్రధాన రైల్వే స్టేషన్, అమరావతిలో స్పోర్ట్సు సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు, గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం, స్మార్టుసిటీ నిర్మాణం నిమిత్తం 16,666 ఎకరాలు అవసరమని సిఆర్‌డిఎ అధికారులు చేసిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తామని మునిసిపల్ మంత్రి పి.నారాయణ రాజధానిలో మీడియాకు తెలిపారు.

తొలుత 44 వేల ఎకరాల్లో మలివిడత భూ సమీకరణ చేయాలని నిర్ణయం తీసుకున్నా ఇటీవల 34 వేల ఎకరాల సమీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2015 నుంచి 2018 వరకు తీసుకున్న 34 వేల ఎకరాలతో పాటు మరో 16 వేల ఎకరాలు ప్రభుత్వ భూములు కూడా సిఆర్‌డిఎ తమ అధీనంలోకి తీసుకుంది. తాజాగా మరో 34 వేల ఎకరాలు మలివిడతలో సమీకరణకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఇందులో తొలిదశలో 16,666 ఎకరాలు తీసుకోనున్నారు. ఇందుకుగాను ఏడు గ్రామాలను ఎంపిక చేశారు. తుళ్లూరు మండలంలో మొదటి విడత సమీకరణనుంచి మినహాయించిన వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాలతో పాటు పర్యాటక కేంద్రం అమరావతి మండలం మరో నాలుగు గ్రామాలను ఎంపిక చేశారు. అమరావతి మండలం వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, ఎండ్రాయిలో 2,166 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు తీసుకోనున్నారు. తుళ్లూరు మండలం వడ్డమానులో 1,913 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు కలిపి మొత్తం 20,494 ఎకరాలు సిఆర్‌డిఎ భూ సమీకరణ చేయనుంది.

రైతుల నుంచి 16,666 ఎకరాలు, ప్రభుత్వ అసైన్డు భూములు 3,828 ఎకరాలు ఉన్నాయని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం సమీకరిస్తున్న ఏడు గ్రామాల్లో ఇప్పటికే గ్రామసభలను నిర్వహించారు. తుళ్లూరు మండలంలోని మూడు గ్రామాల్లో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, అమరావతి మండలంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామసభలను నిర్వహించి రైతులను ఒప్పించారు. తొలుత సానుకూలంగా ఉన్నగ్రామాలను సమీకరణకు ఎంపిక చేశారు. అమరావతి, తాడికొండ, పెదకూరపాడు మండలాల్లో వ్యతిరేకత వ్యక్తం చేసిన గ్రామాలను మలివిడతలోనే రెండో దశలో భూ సమీకరణ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. తొలుత ఏడు గ్రామాల్లో భూ సమీకరణకు త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుందని అధికార వర్గాలు తెలిపాయి. అమరావతి, పెదకూరపాడు మండలాల్లో ఔటర్ రింగ్‌రోడ్డు కోసం భూ సేకరణ ద్వారా 9 గ్రామాల్లో 1173 ఎకరాలు తీసుకోవాలని జాతీయ రహదారుల అధారిటీ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం గమనార్హం.

అమరావతి రైతులకు చేయూత

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతి నిర్మాణానికి, భూములిచ్చిన రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. శుక్రవారం ఆమె సిఎం చంద్రబాబు నాయుడు, పలువురు మంత్రులతో కలిసి రాజధానిలో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతంలో రాజధాని ఏర్పాటు ముదావాహమన్నారు. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలనే నిర్ణయంతోనే బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదని, బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యతని అన్నారు. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దని సూచించారు. క్వాంటం వ్యాలీ, ఎఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఎఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేవలం ఐటీ గురించే కాకుండా ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోందని తెలిపారు. సిఎం చంద్రబాబు మాట్లాడుతూ గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన అమరావతి రాజధాని పనుల్ని ప్రధాని మోదీ సహకారంతో పున్నప్రారంభిం చామని అన్నారు. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాలను త్యాగం చేసిన రైతులకు ధన్యవాదాలు చెప్పారు. ప్రపంచంలో స్ఫూర్తిదాయకమైన ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల పొందిన ప్రాంతం అమరావతి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, పి.నారాయణ, కె.దుర్గేష్, లోకేష్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, వివిధ శాఖలు, బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఇంజినీరింగ్ బ్రేక్

- అధికారుల నిర్లక్ష్యం కారణంగా రద్దయిన 20 పనులు
- రూ.28 లక్షల టెండర్ డిపాజిట్లు వెనక్కిచ్చేందుకు ప్రతిపాదన
- ప్రతి సమావేశంలో కౌన్సిలర్లు అడుగుతున్నా మారని తీరు
- నేడు తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కౌన్సిల్ సమావేశాల్లో ఇంజినీరింగ్ విభాగం వైఫల్యాలపై కౌన్సిలర్లు ధ్వజమెత్తటం పరిపాటిగా మారింది. గత ఐదారు నెలలుగా ఇది జరుగుతూనే ఉన్నా అధికారుల తీరు మాత్రం మారలేదు. దీంతో కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి. 2017-18 నుంచి 2019-20 ఎస్సీ స్పెషల్ గ్రాంట్, జనరల్ ఫండ్ కింద మంజూరైన 20 పనులను రద్దుచేసి, కాంట్రాక్టర్ల టెండర్ డిపాజిట్లను తిరిగి ఇవ్వాల్సి రావడం ఇంజినీరింగ్ విభాగం వైఫల్యానికి అద్దం పడుతోంది.

సమస్యలపై మాట్లాడుతున్న కౌన్సిలర్ (ఫైల్)

ప్రజాశక్తి - తెనాలి

అధికారం, ప్రతిపక్షమనే తేడా లేకుండా కౌన్సిలర్లంతా ఇంజినీరింగ్ విభాగం వైఫల్యంపై ప్రతి కౌన్సిల్ సమావేశంలోనూ నిలదీస్తున్నారు. పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు లేదు. కొత్తగా చేపట్టాల్సిన పనులకు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి లేదు. దీంతో వార్డుల్లో అభివృద్ధి పనులకు మోక్షం లభించడం లేదని, తమకు వార్డుల్లో విలువ లేకుండా పోతోందని కౌన్సిలర్లు ప్రతి సమావేశంలో వాపోతున్నారు. అయినా అధికారుల తీరులో మార్పు లేదు. సమావేశంలో మాత్రం సాదాసీదాగా బదులిచ్చి మిన్నకుంటున్నా తర్వాత పరిస్థితి అంతా మామూలే.

మున్సిపల్ కార్యాలయం వెనుక స్వర్ణకారుల భవనం అసంపూర్తిగానే ఉంది. పూర్తిగా వ్యర్థాలతో నిండి మందుబాబులకు వేదికయింది. దీనిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పినా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని సెప్టెంబర్ 29న జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు టిడిపి కౌన్సిలర్లు నిలదీశారు. ఈ పరిస్థితిని వారంలో చక్కదిద్దుతామని అప్పటి ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ఉన్న మున్సిపల్ ఇంజినీర్ పి.శ్రీకాంత్ చెప్పినా నేటికీ చర్యలు శూన్యం. పనులు

▶ 2లో

ఆరవ వర్ధంతి

మాకు విద్యాబుద్ధులు నేర్పించి, సమాజంలో సంస్కారవంతులుగా తీర్చిదిద్ది, ఉపాధ్యాయునిగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి, ఐక్యఉపాధ్యాయ సంఘం విస్తృతికి అవిరళ కృషి సల్పిన మీరు భౌతికంగా దూరమైనా ఎప్పటికీ మాకు ఆదర్శప్రాయులే.... అశ్రునయనాలతో అరుణాంజలి ఘటిస్తూ....

కీ॥శే॥ రావిపాటి వెంకటేశ్వర్లు గారు

జననం : 1-7-1933 మరణం : 29-11-2019

రిటైర్డ్ హిందీ మాస్టర్ లూథరన్ హైస్కూల్ - యడ్లపాడు

భార్య : రావిపాటి అచ్చమ్మ

మనుమలు - మనుమరాళ్ళు
రావిపాటి చైతన్య - మన్విత
రావిపాటి కోటేశ్వరరావు - లావణ్య
రావిపాటి మనోజ్ - జాహ్నవి
రావిపాటి ధీరజ్

మునిమనుమడు: రావిపాటి అవ్యాన్‌రామ్
ముని మనుమరాలు: రావిపాటి అప్షి

కుమారులు - కోడళ్ళు
రావిపాటి అజయ్ కుమార్ - అరుణ
రావిపాటి విజయనారాయణరావు - మాధవి
లింగారావుపాలెం, యడ్లపాడు మండలం, పల్నాడుజిల్లా.

గుండెపోటుతో ప్రయాణికుడు మృతి

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ ప్రయాణికుడు గుండెపోటుతో మృతి చెందిన ఘటన శుక్రవారం పట్టణంలో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కాండ్రు శివప్రసాద్ (69) గుంటూరు నుండి గురజాలకు మాచర్ల డిపో బస్సులో వెళుతుండగా పిడుగురాళ్ల పట్టణంలోని రఘురాం రెస్టారెంట్ సమీపంలోకి రాగానే గుండెపోటుతో కిందపడిపోయాడు. దీంతో తోటి ప్రయాణికులు గమనించి బస్సులు నిలిపివేశారు. అప్పటికే శివప్రసాద్ మరణించాడని తెలిపారు. శివప్రసాద్ వద్ద ఉన్న ఆధారాలతో కుటుంబ సభ్యులకి సమాచారం అందించినట్లు తెలియజేశారు.

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కృషి

బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయ సాధన కృషి చేస్తామని బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసులు చెప్పారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో 135వ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గుంటూరులోని బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో సభ నిర్వహించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా బిసిలంతా కృషి చేయాలన్నారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడపి వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మారావ్ పూలే బీసీలకు చేసిన సేవలు మరు వలేని వని కొని ఆడారు. రాష్ట్ర సలహా మండలి చైర్మన్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ బహుజనుల మరియు , బాలిక విద్య కొరకు అనేక పాఠశాల స్థాపించారని కొనియాడారు.సెక్రటరీ జనరల్ గుంటుపల్లి శివ పూర్ణయ్య రాష్ట్ర కార్యదర్శి వరికల్లు శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షుడు మేకల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఇంజినీరింగ్ బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం, పూర్తయిన పనులకు అధికారులు బిల్లులు చెల్లించకపోవడం వంటి పరిణామాలపై చర్చించేందుకు కౌన్సిలర్లతో ఒక కమిటీని వేయాలని అదే సమావేశంలో కౌన్సిలర్ టి.రామయ్య సూచించారు. దీనిపైనా అధికారుల చర్యల్లేవు. గతనెల 31న నిర్వహించిన సమావేశంలో కూడా కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. ఇంజినీరింగ్ విభాగం అధికారుల వైఫల్యంతో వార్డుల్లో తాము తలెత్తుకుని తిరగలేక పతున్నామని ఏకరువు పెట్టారు. అయినా పరిస్థితులు మార్పు లేదు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నా ముందుకు సాగటం లేదనే విమర్శలున్నాయి.

అక్టోబర్ నెలాఖరుకు మున్సిపల్ నిధులు ముగింపు నిలువ దాదాపు రూ.7 కోట్లు చూపించినా కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపులు జాప్యం ఎందుకన్నది పెద్ద ప్రశ్న. 2017-18 నుంచి 2019-20 సంవత్సరాల నిధులు ఎస్సీ స్పెషల్ గ్రాండ్, జనరల్ ఫండ్ కింద మంజూరైన పనులలో రద్దయిన 20 పనులకు సంబంధించి కాంట్రాక్టర్ల టెండర్ డిపాజిట్లు, సెక్యూరిటీ డిపాజిట్లు తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. శనివారం జరగాల్సిన సమావేశంలో దాదాపు రూ.28 లక్షలు కాంట్రాక్టర్లకు తిరిగి చెల్లించేందుకు అజెండాలో చేర్చారు. ఇంజినీరింగ్ విభాగం వైఫల్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని కౌన్సిలర్లు అంటున్నారు. గత సమావేశంలో నిర్వహణ ఖర్చులు పేరిట రూ.44 లక్షలు, అదర్స్ పేరిట రూ.4 లక్షలు చూపారు. దీనిపై 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు లెక్కలు చెప్పాలని ప్రశ్నిస్తే అధికారుల నుంచి సమాధానం కొరవడింది. అయితే ప్రస్తుతం సమావేశం జరగాల్సిన అజెండాలో నిర్వహణ ఖర్చుల కింద రూ.75.31 లక్షలు, ఇతర ఖర్చుల కింద రూ.15.99 లక్షలు చూపారు. గత అజెండాలో రూ.48 లక్షలకే లెక్కలు చెప్పలేని పరిస్థితి ఉంటే, అవే పద్దుల కింద తాజా అజెండాలో రూ.90 లక్షల పైచిలుకు చూపారు. మరి దీనిపై కౌన్సిల్లో ఎంత రగడ జరుగుతుందో, కౌన్సిలర్ల ప్రశ్నలకు అధికారులు ఏమి బదులిస్తారన్నది వేచి చూడాల్సిందే.

అమరావతిలో ఆంధ్రా గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్, సిఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఛైర్మన్ కె.ప్రమోద్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రాష్ట్రవ్యాప్తంగా 1,351 శాఖల ద్వారా ఒక కోటి ముప్పై లక్షల ఖాతాదారులకు నాణ్యతతో కూడిన బ్యాంకు సేవలను అందిస్తూ, రాష్ట్రంలో అగ్రగామిగా ఎదుగుతోందని చెప్పారు. ప్రస్తుతం ప్రధాన కార్యాలయం గుంటూరులో ఉందని, అనుమతులు లభించిన వెంటనే అమరావతిలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. సాధ్యమైనంత త్వరలో గుంటూరు నుండి అమరావతికి ప్రధాన కార్యాలయాన్ని తరలిస్తామని చెప్పారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నిర్మలాసీతారామన్, చంద్రబాబునాయుడు

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందుబాటులోకి రావ డమే మా ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఆంజనేయులు అన్నారు.. మీ సమస్యలు చెప్పండి పరిష్కారం మా బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజ లతో నేరుగా మాట్లాడే వేదిక లభిస్తుంది. ఇక్కడ అందిన ప్రతి దరఖాస్తుపై వెంటనే చర్యలు ప్రారంభిస్తాం. నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశా లు జారీ చేశామని తెలిపారు. సమావేశంలో వచ్చిన అన్ని వినతులను వర్గీకరించి, సంబంధిత శాఖల అధికారులకు తక్ష ణమే పంపించాలని ఆయన కార్యాలయ సిబ్బందికి సూచిం చారు.

ప్రజా సమస్యలు వింటున్న ఎమ్మెల్యే

ప్రజాదర్బార్‌లో వచ్చిన కొన్ని అత్యవసర సమస్యలను ఆయనే అక్కడికక్కడే సంబంధిత అధికారులను ఫోన్‌లో సంప్రదించి స్పాట్‌లో పరిష్కరించారు. నిరంతరం మీ మధ్యనే ఉంటాను. మీ సమస్యలు పరిష్కరించడం నా నైతిక బాధ్యత. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని నమ్మకం కలిగి ఉండండి అని భరోసా కల్పించారు. ఏ సమస్యా పెండింగ్ లో ఉండకూడదు. మండలస్థాయి అధికారులు ప్రజలతో మరింత సమన్వయం పెంచి, ఫీల్డ్‌లోకి వెళ్లి సమస్యలను పరిశీలించాలి. నిర్ణీత గడువులోగా నివేదికలు అందించాలని స్పష్ట మైన సూచనలు జారీ చేశారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా, ప్రతి కేసును బాధ్యతగా తీసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొన్ని అత్యవసర కేసులపై వెంటనే కాల్ ద్వారా అధికారులతో మాట్లాడి, స్పాట్‌లో పరిష్కారం చూపారు. నాయకులు, ప్రజాప్రతి నిధులు, మండల పట్టణస్థాయి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావేదికకు విశేష స్పందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వేదికకు విశేష స్పందన లభిస్తుంది.శుక్రవారం నిర్వహించిన ప్రజా వేదిక లో ఎమ్మెల్యే పాల్గొని నియోజకవర్గ ప్రజల నుండి అర్జీలు స్వీక రించారు. ప్రతి సమస్యను విని సంబంధిత శాఖల అధికారు లతో ఫోన్‌లో సంప్రదించి, వాటి పరిష్కారానికి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఇది ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారం కల్పించేందుకు ఎమ్మెల్యే నిరంతర ప్రయత్నాలకు నిదర్శనంగా నిలిచింది. ప్రజల సమస్యల పరిష్కారానికి తమకు అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలను అందిస్తానని ఎమ్మెల్యే చదలవాడా అరవిందబాబు పేర్కొన్నారు. ఈ ప్రజా వేదిక ద్వారా ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు చూపుతున్న అంకితభావం, ప్రజల మధ్య మంచి అవగాహనను మరింత బలోపేతం చేస్తోంది.

ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న ప్రజలు

దాడికి గురైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వినుకొండ

ఇరువురు వ్యక్తుల మధ్య వివాదం, ఘర్షణకు దారి తీసి ఒకరు మృతి చెందిన సంఘటన బొల్లాపల్లి మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో చోటు చేసుకుంది. గురువారం బండ్ల మోటు ఎస్సై సయ్యద్ షమీర్ భాష తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎన్ మరియదాసు (42)ను అదే గ్రామానికి చెందిన వరుసకు అల్లుడైన శామ్యూల్ ఇనుపరాడుతో కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుని గుంటూరు జనరల్ హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కాగా మరియ దాసు తన కుమార్తెను వెంబడించి అల్లరి చేస్తున్నాడనే నేపథ్యంలో వరుసకు అల్లుడైన శామ్యూల్ ను హెచ్చరించాడు. తనను అవమానించాడని కోపంతో ఈనెల 21న శామ్యూల్ గ్రామానికి సమీపంలోని దొంతలకుంట వద్దకు బహిర్భూమికి వెళ్లిన మరియదాసును ఇనుప రాడ్డుతో తలపై, కాళ్లపై కొట్టడటంతో తీవ్రంగా గాయాల పాలయ్యాడు. గాయపడిన మరియదాసును జిజి హెచ్ కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి కుమార్తె, భార్య ఉన్నారు. భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జాబ్ మేళా విజయవంతం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : డాన్ బాస్కో టెక్ సొసైటీ, ఎస్‌బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఎర్రబాలెంలో నిర్వహించిన జాబ్ మేళా శుక్రవారం విజయవంతంగా ముగిసింది. డాన్ బాస్కో టెక్ సొసైటీ ఏపీ, తెలంగాణ ప్రాంతాల ఎంఐఎస్ ప్లేస్‌మెంట్‌కోఆర్డినేటర్ జి. బాలరాజు మాట్లాడారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 256 మంది అభ్యర్థులు హాజరయ్యారని, వారిలో 112 మంది ఎంపిక అయ్యారని తెలిపారు. మిగతా అభ్యర్థులు ఉద్యోగం పొందేలా సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఉద్యోగం నిర్ధారణ కాకపోయిన అభ్యర్థులకు మంగళ గిరి మండలం-ఎర్రబాలెం, 60 లింకుల రోడ్‌లో ఉన్న జెఎంజె ఫార్మేషన్ హౌస్‌లో డ్రోన్, సోలార్ టెక్నా లజీపై ఉచిత శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ పూర్తయిన వెంటనే వారికి ప్లేస్మెంట్ సదుపాయం కల్పించబోతున్నట్లు తెలిపారు. డాన్ బాస్కో ఫాదర్ జీవన్, జె ఎం జె ఫార్మేషన్ హౌస్ సిస్టర్ జ్ఞాన, అలాగే డాన్ బాస్కో టెక్ సొసైటీ సిబ్బంది కల్పన, సరస్వతి, వినయ్, గోపి, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-దాచేపల్లి: మండలంలోని కేసానపల్లి గీతాగురుకుం స్కూల్ వారి ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అం ధత్వ నివారణ సంస్థ గుంటూరు వారి సౌజన్యంతో 30 వ తేది ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఈ శిబిరంలో పిల్లలకు, పెద్దలకు, వృద్ధులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని తెలిపారు.

పంట కొనుగోలులో కూటమి ప్రభుత్వం విఫలం : వైసిపి

ప్రజాశక్తి - కొల్లిపర

ధాన్యం సేకరణలో కూటమి ప్రభుత్వం మిల్లర్ల ఇష్టారాజ్యానికి వదిలేసిందని గుంటూరు జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం కొలిపర మండలంలోని తూములూరు గ్రామంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అనంతరం దావులూరు గ్రామంలోని ధాన్యపు రాశులను పరిశీలించి రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ ధాన్యపు కొనుగోలు విషయంలో పౌరసరఫరాల శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. మొందా తుఫాన్‌తో నష్టపోయిన ధాన్యపు రైతుల పట్ల కూటమి ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వకపోగా అంతంత మాత్రంగా చేతికందిన పంటను ప్రభుత్వము కొనుగోలు చేయకపోగా దళారులకు మేలు జరిగే విధంగా ప్రవర్తిస్తుందన్నారు. గోనెసంచులు లేవు, టార్పాలిని పట్టాలు లేవు. రవాణా వాహనాలు లేవు. అరకొరగా కొనుగోలు కేంద్రాలు ఇబ్బందులన్నీ అధికమించి రైతులు పండిన పంట అమ్ముకుందామంటే కనీసం మద్దతు ధర కూడా లేదని ఆయన విమర్శించారు. ధాన్యపు కొనుగోలు విషయంలో ఏ దశలోనూ ప్రభుత్వ పర్యవేక్షణ అన్నదే లేదన్నారు. కనీసం పంట పట్టుబడికి గోనే సంచులు కూడా సమకూర్చలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వ యంత్రాంగం ఉండిపోయింది అన్నారు ఫలితంగా రోజుల తరబడి రోడ్లపై ధాన్యాన్ని అరబోసుకోవడం ఎత్తుకోవడం లేదా దళారులు అడిగిన రేట్ కి సరుకు ఇచ్చేయడం తప్ప మరో దారి కనిపించట్లేదు అని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో 50 వేల టన్నుల ధాన్యం పండించగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి 8 రోజులలో 36 మంది రైతుల వద్ద 215 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో సరిగా ధాన్యం కొనకపోవడంతో తుపాను భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో రూ 1792 ధర ఉంటే రైతులు దళారులకు 75 కిలోల బస్తాలు కేవలం 1300 మాత్రమే అమ్ముకుంటున్నారని ఆయన వాపోయారు. తుపాన్ కు దెబ్బతిన్న పంటను కోతకోయించే పరిస్థితి లేక ఎకరాకు రూ5000 ఖర్చు చేసి హార్వెస్ట్ మిషన్ల ద్వారా కోతలు కోయిస్తున్నారు పంటలను అమ్ముకుందామంటే ప్రభుత్వము 17శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే నిరాకరిస్తుందన్నారు. పౌర సరఫరాల శాఖ ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంబటి మురళి దొంతి రెడ్డి వేమారెడ్డి నూర్ ఫాతిమా బాలసాని కిరణ్ డైమండ్ బాబు మండల పార్టీ అధ్యక్షులు కల్లం వెంకటప్ప రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యపురాశులను పరిశీలిస్తున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు

టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించారు. వచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి అర్జీదారులకు తగు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతామని భరోసా కల్పించారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఆలపాటి

వాహనాలు ఢీ - ఒకరికి గాయాలు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల పరిధిలోని వేమవరం పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కర్నూలు-గుంటూరు రాష్ట్ర రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వినుకొండ నుంచి గుంటూరు వెళ్తున్న కారు, విజయవాడ నుండి నరసరావుపేట వైపు ప్రయాణిస్తున్న ట్రాలీ వాహనాన్ని ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ప్రమాదంలో ట్రాలీ ఆటో బోల్తా పడింది. కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఫిరంగిపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.

నల్లబర్లీ పొగాకు సాగు చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

నల్లబర్లీ పొగాకు సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల తహసిల్దార్ ఎస్ హేనా ప్రియ తెలియజేశారు. శుక్రవారం పెదనందిపాడు మండలం గోగులమూడి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నల్లబర్లీ పొగాకు పంటకు విరామం - ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ హేనాప్రియ మాట్లాడుతూ ప్రభుత్వం జీవో 740 ప్రకారం నల్లబర్లీ పొగాకు పంటను నిషేధించినట్లు తెలిపారు. ఎవరైనా నల్లబర్లీ పొగాకు సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌ను నియమించారనీ, ఈ బృందంలో తహశీల్దార్ చైర్మన్‌గా, మండల వ్యవసాయాధికారి కన్వీనర్‌గా, ఎస్ఐ, మెడికల్ ఆఫీసర్ మెంబర్లుగా ఉంటారని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి ఐ.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులు ప్రత్యామ్నాయ పంటలుగా శనగ, మొక్కజొన్న, జొన్న సాగు చేసుకోవాలని తెలిపారు. అనంతరం రైతులకు కరపత్రాలు అందజేసి, హౌస్ హోల్డ్ సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ హేనా ప్రియ

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - తెనాలి

పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. ఐతానగర్ వైయస్సార్ సర్కిల్‌లో గాలి రవికుమార్ ఇంట్లో పేకాట ఆడుతున్నారని తెలిసి టూటౌన్ ఎస్సై దుర్గాప్రసాద్ సిబ్బందితో దాడి చేశారు. ఏడు సెల్ ఫోన్లు, రూ.55వేలు స్వాధీనం చేసుకుని నిందితులను స్టేషన్‌కు తరలించారు.

మాట్లాడుతున్న విద్యుత్ ఏఈ మురళి

రాయితీపై సోలార్ విద్యుత్ పరికరాలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ప్రభుత్వం రాయితీతో సోలార్ పలకలు గృహాలకు బిగించుకోవడానికి రూ.78 వేల వరకు రాయితీ ఇస్తుందని మండల విద్యుత్ శాఖ ఏఈ మురళి తెలి పారు. శుక్రవారం మండల పరిషత్ కార్యా లయంలో పంచాయతీ కార్య దర్శులకు, వెల్ఫేర్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మురళి మాట్లాడుతూ మండలంలో 14వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, అందులో 80శాతం గృహాలకు సోలార్ బిగించేలా అవగాహన కల్పించాలని కోరారు. రాయితీతో పాటు ఈ పథకానికి తక్కువ వడ్డీతో బ్యాంకులు రుణాలు అందిస్తాయని తెలియజేశారు. గృహాలకు సోలార్ వల్ల విద్యుత్ ఖర్చు తగ్గుతుందని, మిగులు విద్యుత్తుకు డబ్బులు చెల్లిస్తారని తెలిపారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో గుంటి లక్ష్మీదేవి, ఏపీఎం ఎం.సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షులు కోడూరి రాంబాబు, టిడిపి పార్లమెంటరీ నాయకులు జంపని హను మంతరావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు చిన్నం ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

44 ఏళ్ల నాటి వివాదంలో తీర్పు

ప్రజాశక్తి - తెనాలి

దాదాపు 44 సంవత్సరాల క్రితం దాఖలైన సివిల్ వ్యాజ్యంలో న్యాయమూర్తి శుక్రవారం తీర్పు ఇచ్చారు. తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1981 సంవత్సరానికి సంబంధించి పార్టీషన్ పిటిషన్(ఓఎస్ నెంబరు 135/1981) పెండింగ్‌లో ఉంది. దుగ్గిరాల మండలం మంచికలపూడి గ్రామానికి చెందిన సూరపనేని సూరమ్మ తనకు వారసత్వంగా ఉన్న ఆస్థిలో హక్కు ఉందంటూ 1981లో కోర్టును ఆశ్రయించారు. ప్రతి వాదిగా సూరపనేని వెర్రెమ్మ ఉన్నారు. ఈ దావాలో వాది, ప్రతివాది, వీరు ఇరువురు అప్పటిలో నియమించుకున్న న్యాయవాదులూ మతి చెందారు. వీరి తరపున వారసులు అప్పటినుంచి కేసును కొనసాగిస్తూ వచ్చారు. తెనాలి న్యాయ చరిత్రలోనే అత్యంత ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉన్న ఈ కేసును శుక్రవారం విచారించిన న్యాయమూర్తి ఎం.శ్రీధర్ వ్యాజ్యాన్ని సూరమ్మకు అనుకూలంగా తీర్పు చెప్పారు. సూరమ్మ తరపున మాదినేని రాంప్రసాద్ వాదనలు వినిపించారు.

మాదలలో 'రైతన్నా మీకోసం'

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదల గ్రామంలో శుక్రవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలు అందుతున్నాయా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్ టి.సైదుబాబు, మాదల పిఎసిఎస్ చైర్ పర్సన్ సిహెచ్.పౌలురాజు, మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి, పశువైద్యాధికారి వి.శిరీష, ఏఈవో శేషుబాబు, గ్రామ పెద్దలు రావిపాటి బసవయ్య, రావిపాటి నానయ్య, రావిపాటి మధుబాబు, తెల్లజర్ల వెంకటేశ్వర్లు, రావిపాటి కోటేశ్వరావు, విఏఏ నీలిమ పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE
V ADDL.DISTRICT JUDGE,
RANGA REDDY DISTRICT
AT: L.B. NAGAR
O.S. No.959 OF 2017

Between:
M/s. LUIT INFRATECH PRIVATE LIMITED, Rep. by its Manager, Mr.Srinivasa Raju Marni,
...PETITIONER/PLAINTIFF
AND
1. Mr. MOVVA VASU RAMA KRISHNA And others
...RESPONDENTS/DEFENDANTS

NOTICE/SUMMONS

To,
1. Mrs.MOVVA PADMA, [wife of the deceased-Def.1], aged about 49 years, Occu: Business,
2. Mrs.MOVVA LAVAKUNDAN, [son of the deceased-Def.1], aged about 28 years, Occu: Not known, 6&7 R/o.Sreya Residency, Flat No.201, Navbharat Nagar, 4th Line, Near Gayatri Boutique, GUNTUR-522 007..
Sir,

Please take notice that you are proposed to be added as Legal Heir of Defendant-1 in suit supra and the Hon'ble Court while posting the case for hearing on **18.12.2025**, the undersigned is authorised to carryout publication of this Notice/Summons, hence this Notice. You are advised to appear in person or through Counsel before the Court on the said date at **10.30**am and present your version; failing which, the Hon'ble Court may decide the OS in your absence.

(BY ORDER OF THE COURT)

M/s.K. RAJENDRAN
S.MALLA REDDY
COUNSEL FOR THE PLAINTIFFS Chamber:-
301, Vishal Villa, Methodist Colony, Begumpet, Hyderabad-500 016. Ph: 9440066644

నోటీసు
మహారాజశ్రీ పిడుగురాళ్ల సివిల్ జడ్జి
(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం.9/2022 ఇన్ ఓ.యస్.నెం.29/2018

బిట్వీన్:
లోకిరెడ్డి వెంకట రెడ్డి ...డి.హెచ్.ఆర్.
మరియు
చల్లా వెంకట రామిరెడ్డి ...జె.డి.ఆర్.
టు,
చల్లా వెంకట రామిరెడ్డి, తండ్రి.సైదా రెడ్డి, నివాసం హౌస్ నెం.69/164,19వ వార్డు, కొత్త లక్ష్మణరెడ్డి నగర్,సంగడిగుంట ఎక్స్ టెన్షన్, గుంటూరు (టౌన్ & జిల్లా)

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్.అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టువారు ది. 03-12-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:03-12-2025

కె.ఏడుకొండలు,
యమ్.విజయ్ ఆనంద్,
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్స్,
గుంటూరు.

CHANGE OF NAME

I MOHAMMAD SABEENA GORI(old name) D/o MOHAMMAD KAREEM GORI, Chinakakani, Mangalagiri-Tadepalli Municipal Corporation, Guntur District, AP-522502. Do Here by Publish Inform that I have changed My name as MOHAMMAD SABEENA(New name) D/o MOHAMMAD KAREEM GORI, Chinakakani, Mangalagiri-Tadepalli Municipal Corporation, Guntur District, AP-522502.

IN THE COURT OF HON'BLE
V ADDL.DISTRICT JUDGE,
RANGA REDDY DISTRICT
AT: L.B. NAGAR
O.S. No.959 OF 2017

Between:
M/s. LUIT INFRATECH PRIVATE LIMITED, Rep. by its Manager, Mr.Srinivasa Raju Marni,
...PETITIONER/PLAINTIFF
AND
1. Mr. MOVVA VASU RAMA KRISHNA And others
...RESPONDENTS/DEFENDANTS

NOTICE/SUMMONS

To,
1. Mrs.MOVVA PADMA, [wife of the deceased-Def.1], aged about 49 years, Occu: Business,
2. Mrs.MOVVA LAVAKUNDAN, [son of the deceased-Def.1], aged about 28 years, Occu: Not known, 6&7 R/o.Sreya Residency, Flat No.201, Navbharat Nagar, 4th Line, Near Gayatri Boutique, GUNTUR-522 007..
Sir,

Please take notice that you are proposed to be added as Legal Heir of Defendant-1 in suit supra and the Hon'ble Court while posting the case for hearing on **18.12.2025**, the undersigned is authorised to carryout publication of this Notice/Summons, hence this Notice. You are advised to appear in person or through Counsel before the Court on the said date at **10.30**am and present your version; failing which, the Hon'ble Court may decide the OS in your absence.

(BY ORDER OF THE COURT)

M/s.K. RAJENDRAN
S.MALLA REDDY
COUNSEL FOR THE PLAINTIFFS Chamber:-
301, Vishal Villa, Methodist Colony, Begumpet, Hyderabad-500 016. Ph: 9440066644

మహారాజశ్రీ గౌరవనీయులైన అడిషనల్ సివిల్ జడ్జి
(సీనియర్ డివిజన్ తెనాలి.
హెచ్.ఎమ్.ఓ.పి 158/2025

బిట్వీన్
కేశంశెట్టి ఉరఫ్ రేళ్ళ శోభన ...పిటీషనర్
వర్సెస్
కేశంశెట్టి రవితేజ ....రెస్పాడెంట్
టు
కేశంశెట్టి రవితేజ తండ్రి శ్రీనివాసరావు (లేట్), మారం బజార్, మారీస్ పేట, తెనాలి.
ప్రస్తుత నివాసం కేరాఫ్ మల్లేశ్వరరావు కిర్బీ కాలనీ, మూతంగి ఏరియా, హెదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

పై నెంబర్ గల హెచ్.ఎమ్.ఓ.పి 158/2025 అను నెంబర్ గల పిటీషన్ ను నాక్లయింటు మీ పై విడాకుల కొరకు గౌరవనీయులైన శ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో ఈ పిటీషన్ ను నా క్లయింటు దాఖలు చేసియున్నారు. ఈ పిటీషన్ లో మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పంపినప్పటికీ మీరు సదరు నోటీసును తీసుకోనందున పైన తెలిపిన శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా పై విషయం గురించి మీకు తెలియజేయమని ఆర్డర్ వేసి యున్నందున మీకు ఈ విషయం గురించి ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరచటమైనది. మీయొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.09-12-2025 తేదీకీ వాయిదా వేసి యున్నారు. వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోనవలయును. అట్లుగాని యెడల మీ పరోక్షంగా ఈ పిటీషన్ ను శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు అని తెలియజేయటమైనది..

వాయిదా తేదీ: 09-12-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
కుర్రా శ్రీనివాసరావు,
మన్నవ కిరణ్,
అడ్వకేట్స్,తెనాలి

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో (సీనియర్ డివిజన్)
O.S No:62/2025

Between:
ఏలూరి ప్రసాద్ ...వాది
V/s
1) అమరా సుధారాణి వగైరాలు ...ప్రతివాదులు
To,
D1) అమరా సుధారాణి W/o లేటు వెంకటేశ్వరరావు.
D2) అమరా కీర్తి సమీరా D/o లేటు వెంకటేశ్వరరావు.
D3) అమరా ప్రియాంక D/o లేటు వెంకటేశ్వరరావు.
D4) అమరా వంశీ కృష్ణ S/o లేటు వెంకటేశ్వరరావు.

D1 To D4 ల అందరి అడ్రెస్: ఫ్లాట్ నెం.501, సిరి ఎస్టేట్, శారదాంభ థియేటర్ వెనుక, ప్రకాష్ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

పై నెంబర్ దావాలో మరియు I.A No: 308/2025 (U/o 38 R5 CPC) లో మీరు పై కోర్టు వారి నోటీసులు తీసుకొనని కారణంగా ఈ పేపర్ ప్రకటన మీ యొక్క నోటీసు నిమిత్తం ది.09-12-2025 న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావా మరియు I.A No:308/2025 పిటిషన్ మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుములంగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా ది.09-12-2025

శ్రీ బి.అనీల్ కుమార్,
వాది తరపు న్యాయవాది,
నరసరావుపేట.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో (సీనియర్ డివిజన్)
O.S No:60/2025

Between:
ఏలూరి జయసుధ ...వాది
V/s
1) అమరా సుధారాణి వగైరాలు ...ప్రతివాదులు
To,
D1) అమరా సుధారాణి W/o లేటు వెంకటేశ్వరరావు.
D2) అమరా కీర్తి సమీరా D/o లేటు వెంకటేశ్వరరావు.
D3) అమరా ప్రియాంక D/o లేటు వెంకటేశ్వరరావు.
D4) అమరా వంశీ కృష్ణ S/o లేటు వెంకటేశ్వరరావు.

D1 To D4 ల అందరి అడ్రెస్: ఫ్లాట్ నెం.501, సిరి ఎస్టేట్, శారదాంభ థియేటర్ వెనుక, ప్రకాష్ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

పై నెంబర్ దావాలో మరియు I.A No: 309/2025 (U/o 38 R5CPC) లో మీరు పై కోర్టు వారి నోటీసులు తీసుకొనని కారణంగా ఈ పేపర్ ప్రకటన మీ యొక్క నోటీసు నిమిత్తం ది.03-12-2025 న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావా మరియు I.A No:309/2025 పిటిషన్ మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుములంగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా ది.03-12-2025

శ్రీ బి.అనీల్ కుమార్,
వాది తరపు న్యాయవాది,
నరసరావుపేట.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI
O.S. 847/2022

Between:
Cheeli Mary and 3 others ...Plaintiff
Vs
Cheeli John Elisha and 8 others ....Defendants

To,
9th Defendant: Kondamudi Hema Sri, W/o Cherukuri Naga raj, Flat. no 401, Royal residency, Nelapadu, Guntur District.

మీకు ఈ పై నెంబర్ దావా లో ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచటమైనది. మీ హాజరు నిమిత్తం ది. 10-12-2025వ ఈ తేదీకి శ్రీ కోర్టువారు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు దావా లో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 10-12-2025

ఇట్లు
చందు వెంకటేశ్వరరావు
వాది తరపు న్యాయవాది, తెనాలి.
సెల్: 9440852446

సాగునీరందక బెట్టకొస్తున్న పైర్లు

కుప్పగంజి వాగు నుండి నీటి మళ్లింపు పథకానికి మరమ్మతులు చేయాలని రైతు, ప్రజా సంఘాల డిమాండ్

పొలాలను పరిశీలిస్తున్న రైతు, ప్రజా సంఘాల నాయకులు, రైతులు చందాలేసుకుని చేయిస్తున్న మరమ్మతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కుప్పగంజి వాగు నుండి నీటి మళ్లింపు పథకానికి మరమ్మతులు చేస్తే చిన్న, సన్నకారు రైతులకు చెందిన 700 ఎకరాలకు సాగు నీరు సక్రమంగా అందుతుందని రైతు, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. కుప్పగంజి వాగు నీరు మళ్లింపు పథకం కింద సాగవుతున్న పొలాలను వారు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం జిల్లా నాయకులు కె.రామారావు మాట్లాడుతూ నరసరావుపేట మండలం కేతముక్కల అగ్రహారం వద్ద గల కుప్పగంజి వాగు నుండి కె.అగ్రహారం, గుంటగార్లపాడు, రంగారెడ్డిపాలెం ములకలూరు, జొన్నలగడ్డ గ్రామాల్లో 700 ఎకరాలు నీటి డైవర్షన్ కాల్వ కింద పంటలు సాగు చేస్తున్నారన్నారు. నీటి మళ్లింపు పథకం మరమ్మతులకు గురై పొలాలకు నీరు సరిగా అందడం లేదని చెప్పారు. ప్రస్తుతం వరి, మిర్చి, మొక్కజొన్న, తదితర పంటలు బెట్ట దశలో ఉండి ముడత వచ్చి ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వెలిబుచ్చారు. మిర్చి సాగులో ఎకరాకు రూ.50 వేల వరకు, మొక్కజొన్నకు రూ.30 వేలు చొప్పున రైతులు పెట్టుబడులు పెట్టారన్నారు. ఈ దశలో నీరందకుంటే రైతులు పూర్తిగా నష్టపోతారని చెప్పారు. మిర్చి రైతులు ఎకరాకు రూ.వెయ్యి, మొక్కజొన్న ఇతర పంటలు సాగు చేసిన రైతులు రూ.500 చొప్పున చందాలు వేసుకుని కాల్వ మరమ్మతులు చేసుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఇరిగేషన్ శాఖ అధికారులు సందర్శించి పూర్తి స్థాయిలో నీరందించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. చందాలు వేసుకుని పనులు చేయించుకున్న రైతులకు ఆ మొత్తాన్ని పరిహారంగా ఇవ్వాలన్నారు. పొలాల పరిశీలనలో పిడియం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఎన్.రామారావు, బిసి సంక్షేమ సంఘం నాయకులు బి.శ్రీనివాసరావు, నీటి సంఘాల అధ్యక్షులు కె.గోపాలరావు, రైతులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దేశం గర్వించే స్థాయికి పిల్లల్ని తీర్చిదిద్దండి

ప్రజాశక్తి - నాదెండ్ల

వ్యవసాయంపై ఆధారపడి బతికే పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థుల్ని దేశం గర్వించే స్థాయిలో తీర్చిదిద్దాలని, నాణ్యమైన విద్యాబోధనలో రాజీపడొద్దని ఉపాధ్యాయులకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు సూచించారు. మండలంలోని సాతులూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి అయినా అరవిందబాబు, స్థానిక ఎమ్మెల్యే పుల్లారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ ఈ పాఠశాల నుండి అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని, ఎంతోమంది గొప్పవిద్యార్థులను సాతులూరు పాఠశాల అందించిందని చెప్పారు. పాఠశాల ప్రతిష్టను కాపాడుకోవడానికి అందరం కృషి చేయాలన్నారు. విలువలతో కూడిన విద్యను పొందిన వారే శాశ్వత విజయాన్ని సాధించగలరని చెప్పారు. పుల్లారావు మాట్లాడుతూ పాఠశాల హెచ్ఎం గోరంట్ల శ్రీనివాసరావు తన సొంతనిధులతో విద్యార్థులకు మేలు చేస్తున్నారని, గతంలో కొండవీడులో పనిచేసినప్పుడు రూ.15 లక్షలతో అక్కడి పాఠశాలను అభివృద్ధి చేశారని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలకు అరవిందబాబు ఇటీవల బహూకరించిన సరస్వతిదేవి విగ్రహాన్ని ఇద్దరు ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. కొత్తగా నిర్మించిన డిజిటల్ ల్యాబ్, తరగతి గదిని ప్రారంభించారు.

అతిథి అధ్యాపక పోస్టులకు 3న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్‌లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు వచ్చేనెల 3న కాలేజీలో నిర్వహిస్తామని ప్రిన్సిపల్ డాక్టర్ నయీమ్‌భాను శుక్రవారం తెలిపారు. కళాశాలలో గణితం 01 (మైనర్ సబ్జెక్టు) ఖాళీగా ఉందని, రెగ్యులర్ పీజీలో 55 శాతం మార్కులు వచ్చిన వారు అర్హులని, యుజిసి నెట్ , ఏపీ నెట్, పీహెచ్డీ, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుదని పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియంలో సబ్జెక్టు చెప్పేవారు మాత్రమే అర్హులన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో బుధవారం ఉదయం 10 గంటలకు కాలేజీలో ఇంటర్వ్యూకు హాజరవ్వాలని, ఆసక్తి ఉన్నవారు aprdc.nagarjunasagar@gmail.comనకు తమ వివరాలు, ధ్రువపత్రాలను పిడిఎఫ్ ఫార్మాట్‌లో పంపాలని, మరిన్ని వివరాల కోసం ఫోన్ : 8688169290కు సంప్రదించాలని సూచించారు.

రబీకి ఎరువులు అందుబాటులో ఉంచాలి : సిపిఎం

ప్రజాశక్తి-దాచేపల్లి

ఖరీఫ్‌లో ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడ్డారని, కనీసం రబీలో అయినా ఈ సమస్య లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని సిపిఎం మండల కార్యదర్శి ఆంజనేయరాజు కోరారు. ఇప్పటికే రైతులు రెండో పంట సాగుకు సిద్ధమయ్యారని, చాలాచోట్ల నారు కూడా పోశారని అన్నారు. అధికార పార్టీ నాయకులతో అధికారులు కుమ్మక్కై ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తోందని, ఇందుకు అవకాశం ఇవ్వకుండా రైతులకే ఎరువు నేరుగా అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే వ్యవసాయాధికారుల కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపడతామన్నారు.

నేడు, రేపు పల్నాడు బాలోత్సవం 3వ పిల్లల పండుగ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో నిర్వహించే పల్నాడు బాలోత్సవం 3వ పిల్లల పండుగకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దేశ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడడంతో పాటు చిన్నారులలో సృజనాత్మకత, దేశభక్తి, అభ్యుదయ భావాలు ఇముడింపజేసేందుకు బాలోత్సవంను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పల్నాడు జిల్లా వ్యాప్తంగా 200లకు పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 10 వేలమందికిపైగా విద్యార్థులు 69 అంశాల్లో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్లు ఇప్పటికే పూర్తయ్యాయి. పోటీలన్నీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు వేదికలపై ఏకకాలంలో జరుగుతాయి. కోలాటం, శాస్త్రీయ నృత్యం, లఘునాటికలు, బుర్రకథ, విచిత్ర వేషధారణ వంటి అంశాలు బాలోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్వాహకులు చెప్పారు.

పల్నాడు జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్.చంద్రకళకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న కమిటి సభ్యులు

జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ కేటగిరిల్లో పోటీలు ఉంటాయన్నారు. ఆహ్వాన పత్రాలను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, బాలోత్సవాల రాష్ట్ర నాయకులకు, అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. విద్యార్థులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు భోజన ఏర్పాట్లు చేశారు.

సౌత్‌జోన్ టోర్నీకి వర్సిటీ వాలీబాల్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల వాలీబాల్ పోటీలు నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో నిర్వహించగా ఉత్తమ ప్రతిభ చాటిన క్రీడాకారులను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పురుషుల వాలీబాల్ జట్టుకు ఎంపిక చేసినట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ చైర్మన్, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. క్రీడాకారుల ఆటతీరు, ఫిట్‌నెస్, నైపుణ్యాలను పరిగణలోకి తీసుకొని ఈ ఎంపికలు చేసినట్లు చెప్పారు. ఐ.కళ్యాణ్ కుమార్, ఎ.ఉమామహేశ్వరరావు, ఎం.మణికంఠరెడ్డి, జె.నితిన్ కుమార్ (కృష్ణవేణి డిగ్రీ కళాశాల-నరసరావుపేట) బి.మనోజ్, పి.శ్రీను, సిహెచ్.కోటి, వి.శంకర్ (యుసిపిఇఎస్ఎస్), బి.విజయ్ కుమార్‌రెడ్డి, డి.బాలరెడ్డి (బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్), షేక్.ఉస్మాన్ (ధనలక్ష్మి కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్-ఎ.ముప్పాళ్ల), కె.శేఖర్ బాబు, (ఎపిఆర్‌డిసి), బి.వెంకటేష్ (కెబిఆర్ డిగ్రీ కళాశాల-నరసరావుపేట), వై.అశోక్‌బాబు (వేద కాలేజ్ ఆఫ్ ఫార్మసీ), స్టాండ్‌బైలుగా వై.కుమార్ (కృష్ణవేణి డిగ్రీ కాలేజ్-నరసరావుపేట), ఎన్.సబీర్ (ఎఎన్‌యు), సయ్యద్ అబ్బాస్, (చిప్స్). కె.భానుప్రకాష్ (ధనలక్ష్మి కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్-ఎ.ముప్పాళ్ల) ఎంపికయ్యారని వివరించారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా డాక్టర్ పి.గౌరీ శంకర్, డాక్టర్ పి.శ్రీనివాస్, జె.ప్రేమ్‌కుమార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అబ్జర్వర్ డాక్టర్.డి సూర్యనారాయణరావు వ్యవహరించారని తెలిపారు. ఎంపికైన జట్టు వచ్చేనెల 10-14 తేదీల్లో జె.ఎన్.టి.యు కాకినాడలో నిర్వహించే సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల పురుషుల వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర ఆదిబాబు తెలిపారు.

పిన్నెల్లి సోదరులకు బెయిల్ రద్దు

పిటిషన్ల కొట్టివేత - సరెండర్ అయ్యేందుకు రెండు వారాలు గడువు ఇచ్చిన సుప్రీం కోర్టు

ప్రజాశక్తి - మాచర్ల

వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసులో వైసిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని సోదరుడు వెంకటరామిరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో సుప్రీంకోర్టు వీరికి మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఆ మధ్యంతర బెయిల్‌ను రద్దు చేసింది. పల్నాడు జిల్లా మాచర్లలో సంచలనం సృష్టించిన టిడిపి నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు హత్య కేసులో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది మే24న గుండ్లపాడుకు చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ మొద్దయ్య, అతని సోదరుడు జవిశెట్టి కోటేశ్వరరావు ఒక పెళ్లికి ద్విచక్ర వాహనంపై వెళ్లి వస్తుండగా వెల్దుర్తి మండలం బొదిలవీడు వద్ద వారిని ఒక స్కార్పియో వాహనం ఢీ కొట్టింది. మొద్దయ్య అక్కడికక్కడే మృతి చెందగా కొనఊపిరితో ఉన్న కోటేశ్వరరావును రాయితో మోది చంపినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎ6గా, వెంకట్రామిరెడ్డిని ఎ7గా ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. అరెస్టు నుంచి మినహాయింపు కోసం పిన్నెల్లి సోదరులు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన రెండు పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేశారు. వీరు సరెండర్ అయ్యేందుకు సుప్రీంకోర్టు రెండు వారాలు గడువు ఇచ్చింది.

లాడ్జీకి వచ్చేవారి వివరాలన్నీ నమోదు చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : లాడ్జీల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సిఐ సిహెచ్.ప్రభాకర్, ఎస్ఐ లేఖప్రియాంక హెచ్చరించారు. స్టేషన్ పరిధిలోని లాడ్జి నిర్వాహకులతో శుక్రవారం సమావేశమైన వారు మాట్లాడుతూ లాడ్జీల్లో అవాంఛనీయ సంఘటనలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా యాజమాన్యం జాగ్రత్త వహించాలన్నారు. గది అద్దెకు తీసుకునే వారి ఆధార్, ఫోన్ నంబర్, ఇతర వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. పోలీసులు తనిఖీలకు వచ్చినప్పుడు వివరాలు నమోదు చేసిన రికార్డులు చూపాల్సి ఉంటుందని చెప్పారు.

ప్రచార ఆర్భాటాలు మాని రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - కొల్లిపర

ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు మాని దగాపడుతున్న ధాన్యం రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్నా శివశంకర్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డితో కలిసి కొల్లిపర, శివలూరు, తూములూరు, దావులూరు గ్రామాల్లోని కళ్ళలో ఆరబోసిన ధాన్యం రైతులను కలిసి ధాన్యం విక్రయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భీమవరపు రవీంద్రారెడ్డి

కొల్లిపర గ్రామంలో కల్లాలలో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

చీమలదిన్నె విజయ్, మోర్ల మాణిక్యరావు, ఆరెమండ నాగిరెడ్డి, యార్లగడ్డ వీరబ్రహ్మం, జిలుగు ముక్కంటి తదితరులు సమస్యలను ఏకరవు పెట్టారు. వారం రోజుల కిందట బయట మార్కెట్లో 1450 రూపాయలు ఉన్న బస్తా ధర ఇప్పుడు 1250 నుండి 1300కు పడిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. దావులూరు రైతు జిలుగు ముక్కంటి మాట్లాడుతూ రెండు ఎకరాల భూమి గాను ఒక గుంట భూమి నమోదు కాకపోవటంతో ఆ ధాన్యాన్ని ఏం చేసుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. గోతాలు లారీల సమస్యను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి సూచించరు శివశంకర్‌రావు దావులూరు సచివాలయంలో అధికారులతో మాట్లాడి రైతాంగం ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు మొలకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో తేమ శాతం మిషన్లు, గోతాలు అందుబాటులోకి తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణలో పాల్గొన్న శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి

కాటూరి శిల్పశాలలో రైతు విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రపంచానికి సూర్యుడు వెలుగునిస్తున్నట్లే విగ్రహాల తయారీ కేంద్రానికి కాటూరి ఆర్ట్ గ్యాలరీ వెలుగునిస్తుందని శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) అన్నారు. శుక్రవారం కంచర్లపాలెం గ్రామం కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటుచేసిన ధాన్యం బండితో నడుస్తున్న రైతు విగ్రహాన్ని బాలస్వామీజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక వైవిధ్యమైన కళాఖండాలు పొందుపరిచిన కాటూరి ఆర్ట్ గ్యాలరీ సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలో తెనాలి ప్రాంతానికి ప్రత్యేక స్థానం ఉన్నట్లే విగ్రహాల తయారీలో కాటూరి శిల్పశాలకు అంతటి పేరుప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. కాటూరి వ్యవస్థాపకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్యాలరీలో ఉన్న కళా ఖండాలను అనేక రకాల లోహాలతో రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిటిడి దాస ప్రాజెక్ట్ చైర్మెన్ గోవాడ వాసు, షణ్ముఖ జ్యువెలరీస్ అధినేత పెనుగొండ వెంకటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీహర్ష పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రజాశక్తి - గుంటూరు

కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు అన్నారు. శుక్రవారం గుంటూరు మండల కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి ఒక్క అర్జీని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నెలలో ఒక రోజు ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వజ్రశ్రీ, ఎంపిడిఒ బండి శ్రీనివాసరావు, గుంటూరు తూర్పు తహశీల్దార్ సుభాని, డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - గుంటూరు

భారీగా పెంచిన ఫిట్‌నెస్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజి డిమాండ్ చేశారు. శుక్రవారం పాత గుంటూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆటో, లారీ, మినీ బస్సు, ఇతర వాహనదారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. శివాజీ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇన్సూరెన్స్ ప్రీమియం, గ్రీన్‌టాక్స్, రోడ్డు టాక్స్, బండి కొంటె టాక్స్, అమ్మితే టాక్స్, వేరే పేరు మీదకి ట్రాన్స్ ఫర్ చేస్తే టాక్స్ ఈ విధంగా అన్ని రకాల టాక్స్‌లు విపరీతంగా పెంచారన్నారు. చిన్నచిన్న పొరపాట్లకు డ్రైవర్లకు భారీ మొత్తంలో పెనాల్టీలు, జైలు శిక్షలు విధించే విధంగా మోటారు వాహన చట్టంలో సవరణలు చేశారన్నారు. జీవో నెంబర్ 21 అన్ని

సమావేశంలో మాట్లాడుతున్న శివాజి

రకాల ఫీజులు పెనాల్టీలు విపరీతంగా పెంచారని, ఇప్పుడు మోడల్ తక్కువ వాహనాలకు విపరీతంగా భారీగా పెంచారన్నారు. వీటిని తగ్గించు కోవటం కోసం రాబోయే కాలంలో జరిగే ఆందోళనల్లో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు అధ్యక్షత వహించగా, నాయకులు షేక్ మస్తాన్, జి.శంకర్రావు, టి.శ్రీరాములు, కె.కుమార్, మహేంద్ర, రవి, మరియబాబు, సలాం, శ్రీకాంత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు సాధించేవరకూ పోరాటం

ప్రజాశక్తి - మంగళగిరి

ఇళ్ల స్థలం లేని పేదలు ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాటానికి పేదలు సిద్ధం కావాలని సిపిఎం సీనియర్ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ అన్నారు. శుక్రవారం రత్నాలు చెరువులోని సింహాద్రి శివారెడ్డి భవన్‌లో ఇళ్ల స్థలం లేని పేదలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ ఇళ్ల స్థలం లేని పేదలందరికీ ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు. మంత్రి లోకేష్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే పేదలను

మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు బాలకృష్ణ

సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా ఎం.చంద్రారావును ఎన్నుకున్నారు.

360వ రోజుకు కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శక్రవారం నాటికి 360వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు, యూనియన్ నాయకులు కె.స్టీవెన్, బూరగ అంకయ్య, షేక్ సుభాని, సూర్యప్రకాష్ ప్రారంభించారు. దీక్షల్లో దేరంగుల రమణమ్మ, మొలకశారదా, బళ్లా శివమ్మ, వేము రిబ్కా, దామవరపు సువర్ణకుమారి కూర్చున్నారు. కార్యక్రమంలో టి.నాగేశ్వరావు, డి.నాగేశ్వరావు, హగ్గయ్య, యహెూషువ, ఎన్.దుర్గారావు, ఆశీర్వాదం, దేవా, ఏసోబు, షంషుద్దీన్, ఇమాంబి, శివమ్మ, దుర్గాభవాని, శారమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

నేడు, రేపు మంగళగిరిలో బాలోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి – తాడేపల్లి బాలోత్సవం మూడవ పిల్లల పండుగ మంగళగిరి పట్టణంలోని అరవింద మోడల్ స్కూల్లో శనివారం, ఆదివారం జరగనున్నాయి. ఈ సందర్భంగా అరవింద మోడల్ స్కూల్‌లో ఏర్పాట్లను నిర్వాహకులు శుక్రవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు, మన కలల మెరుపు మన పిల్లలే! ఇంటా బయటా వెల్లివిరిసేది, అహ్లాదం వెల్లువెత్తేదీ చిన్నారులతోనే! ఒక పక్క బాలల ప్రతిభా పాటవాలూ, శక్తి యుక్తులూ పెరుగుతాయని అన్నారు. కొత్త రకమైన ఆటలు, సినిమాలు, సాంస్కృతిక రూపాలు సైతం సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్, టీవీల ద్వారా పిల్లలకు అందుతున్నాయి. మరోవైపు చూస్తే ఆటపాటలూ, వ్యాయామం, శారీరక శ్రమ తగ్గిపోతున్నాయి. పుస్తకాల కుస్తీ, పాఠాల బట్టీ, హెూం వర్క్ యుద్ధం... ఇదే బడిపిల్లల జీవితంగా మారిందని అన్నారు. జీవితానికి చదువు చాలా ముఖ్యమే! కానీ, పిల్లలు ఒత్తిడితో కష్టపడి కాక, ఇష్టపడి చదివే వాతావరణం కావాలి. వారి అభిరుచులనూ, అసక్తులనూ, సృజననూ, జ్ఞానతృష్ణనూ ప్రోత్సహించే పరిస్థితులు ఉండాలి. మనకు ఎంతో ఇస్తున్న సమాజానికి కొంతయినా తిరిగి ఇవ్వాలన్న సామాజిక చైతన్యం పెరగాలి. కుల మత తారతమ్యాలు సమసిపోవాలి. అంతా ఒక్కటనే భావన పెరగాలి. చిన్నారుల్లో ఇటువంటి విశాల భావనలు పెరగడానికి, సఅజనను ప్రోత్సహించటానికి మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం పిల్లల పండగను నిర్వహిస్తున్నామని తెలిపారు. బాలోత్సవంలో 3 విభాగాలుగా 13 అకడమిక్, 9 సాంస్కృతిక ఈవెంట్లలో 37 రకాల పోటీలు జరుగుతాయన్నారు. వివిధ పాఠశాల నుండి మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు మండలాల నుండి 2500 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల ఉత్సవం రాష్ట్ర బాధ్యులు పి.మురళీకృష్ణ, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం మూడవ పండుగ కమిటీ గౌరవ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరావు, అధ్యక్ష కార్యదర్శులు వి.వి.ప్రసాద్, పి.రాజశేఖర్, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఇంద్రాణి, వల్లభనేని వాణి ఏర్పాట్లను పరిశీలించారు.

బాలోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన సభ్యులు

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటంలో ముందు భాగాన యుటిఎఫ్

ప్రజాశక్తి - కొల్లిపర

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో యుటిఎఫ్ ముందంజలో ఉంటుందని మండల అధ్యక్షులు ఎస్. వరప్రతాప్‌కుమార్ అన్నారు. శుక్రవారం కొల్లిపర మండల యూటీఎఫ్ కార్యవర్గ ఎన్నికలు స్థానిక రెగ్యులర్ పాఠశాలలో జరిగాయి ఈ ఎన్నికలలో యుటిఎఫ్ మండల గౌరవధ్యక్షులుగా ఎన్.డి.వి.ఆర్.ఫణి, మండల అధ్యక్షులుగా ఎస్. వరప్రసాద్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పి.సుగుణ కుమారి, ప్రధాన కార్యదర్శి షేక్ కాలేషావలి, కోశాధికారి ఎం.శ్రీరాం, మహిళా కార్యదర్శి అపర్ణ, జిల్లా ప్రతినిధులుగా బి.శ్రీనివాస్ రెడ్డి, ఎం.చింతయ్య, బేతాళ మద్రిదాసు ఎన్నికయ్యారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శ్రీలత, సూర్యకుమారి పద్మావతి, అహ్మద్ హుస్సేన్, సత్తార్, మృత్యుంజయరావు పాల్గొన్నారు.

కార్పోరేషన్ కార్యాలయం వద్ద నాయకుల నిరసన

కార్మికుడిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఆత్మకూరు రోడ్డులోని శ్మశానం వద్ద కాపులా ఉంటున్న మున్సిపల్ కార్మికుడు ఎస్.అంజిబాబుపై దాడిచేసిన వారిని అరెస్టచేయాలని నాయకులు కోరారు. అంజిబాబుపై అదే ప్రాంతానికి చెందిన సిహెచ్.రమేష్ శుక్రవారం దాడికి పాల్పడ్డారు. ఈ దాడిని నిరసిస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.చెంగయ్య మాట్లాడుతూ కార్మికులకు భద్రత లేకుండా పోతోందన్నారు. శ్మశానం పాయింట్ వద్ద చెత్త వేయకుండా చూడడానికి అంజిబాబును కాపలా పెట్టారని, రెండు రోజులుగా పోస్తూనే ఉన్నా చెప్పినప్పటికీ వినకుండా రమేష్ దాడికి పాల్పడ్డారని అన్నారు. వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. ఈ మేరకు కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు వై.శివ నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వరమ్మ, తిరుపతమ్మ, పి.మేరి, నాగరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు వద్దని క్యాండిల్ ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

బాల్య వివాహాల నియంత్రణ ఆరోగ్యవంతమైన సమాజానికి నాంది పలుకుతుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. రూరల్ గ్రామం గుడివాడలో గురువారం రాత్రి చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ట్రస్ట్ (క్రాఫ్ట్) ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన క్యాండిల్ ర్యాలీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాల్యవివాహాలను నిర్మూలించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ఇంటెన్సివ్ యాక్షన్ ప్లాన్ ద్వారా గుంటూరు జిల్లాను ఒక సంవత్సర కాలంలో బాల్య వివాహరహిత జిల్లాగా ప్రకటించడానికి అన్ని ప్రభుత్వ శాఖలతో కలిసి పని చేస్తామని కమ్యూనిటీ సోషల్ వర్కర్ షేక్ పర్వీన్ సుల్తానా ప్రతిజ్ఞ చేయించారు. బాల్ వివాహ ముక్త్ భారత్ అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ రాకేష్, పంచాయతీ సెక్రెటరీ కిషోర్, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

నాగేశ్వరావును సన్మానిస్తున్న అతిథులు

నాగేశ్వరావుకు జాతీయస్థాయి అవార్డు అభినందనీయం

ప్రజాశక్తి - దుర్గి

ఫోటో పత్రిక ఎడిటర్, సీనియర్ ఫోటో జర్నలిస్ట్ పుట్ల నాగేశ్వరరావుకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం అరుదైన గౌరవమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 ఏ వైస్ గవర్నర్ మేడం నాగేశ్వరావు, వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అన్నారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డ్ (ఒడిశా) భువనేశ్వర్‌లో నాగేశ్వరావు జాతీయస్థాయి పురస్కారం అందుకున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక వాసవి క్లబ్ కార్యాలయంలో శుక్రవారం పుట్ల నాగేశ్వరరావును శాలువా, మొమెంటోతో క్లబ్ సభ్యులు సన్మానించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ నాగేశ్వరావు పేపర్ బాయ్ స్థాయి నుండి ఫోటో జర్నలిస్ట్ స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధుల వెంకట నాగేశ్వరావు, సభ్యులు పందిరి శ్రీనివాసరావు, బచ్చు రాజ్‌కుమార్, పి.నరసింహారావు, బి. వీరబ్రహ్మం పాల్గొన్నారు.

వివేకానందుని బోధనలు ఆచరణీయం

ప్రజాశక్తి - దుర్గి

వివేకానందుని బోధనలు విద్యార్థులు ఆచరించాలని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం ఉషారాణి అన్నారు. స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో మాచర్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బహుమతి ప్రదానం చేశారు. రామకృష్ణ మఠం రాజమండ్రి వారి ఆధ్వర్యంలో శ్రీరామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి సౌజన్యంతో నిర్వహించిన జాగృతి పోటీలలో గెలుపు పొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల హెచ్‌ఎం ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, దేశభక్తి, త్యాగం, సేవ అలవర్చుకొని మంచి నడవడికతో స్వామి వివేకానంద భావాలను అలవర్చుకొని మహానుభావులు కలలు కన్నా భారతదేశాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు రత్నం, బాల నాగమ్మ, అయోష పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ వైవి. నారాయణ

వ్యవస్థాపకత, ఆవిష్కరణలుపై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఇనిస్టిట్యూషనల్, ఇన్నోవేషనల్ కౌన్సిల్ (ఐఐసి)- వ్యవస్థాపక అభివృద్ధి సెల్ (ఇడిసి) ఆధ్వర్యంలో కెరీర్ అవకాశంగా వ్యవస్థాపకత, ఆవిష్కరణలు అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్రం, వరంగల్ ఏఎస్.టిఆర్‌ప స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎస్.ఆర్ విశ్వ విద్యాలయం డీన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గోలీ గురునాథం హాజరై విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడారు. దృఢ సంకల్పం ఉంటే జీవి తంలో ఏదైనా సాధించవచ్చన్నారు. నూతన ఆవిష్కరణ లతో విద్యార్థులు కెరీర్ అవకాశంగా వ్యవస్థాపకతలు కెరీర్ మెరుగు పరుచుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. కళాశాల ఫౌండర్ ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో ఇడిసి కన్వీనర్ సిహెచ్ నాగేశ్వరరావు, ఐఐసి కన్వీనర్ కె.సతీష్ పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే 135వ వర్ధంతి సందర్భంగా పల్నాడు రోడ్డులోని జ్యోతిరావు పూలే విగ్రహానికి, బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ భారతదేశపు తొలి సామాజిక ఉద్యమకారులుగా పూలే, సావిత్రిబాయి పూలే చేసిన సేవలు కొనియాడారు. మహిళలు విద్య ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పాటు ఉంటుందన్నారు. సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు యామా మురళి, నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాంప్రసాద్, కె.బాలాజీ, నాగారపు గురు ఆంజనేయులు, సాంబశివరావు, ఎస్.తిమ్మరాజు, ఎస్.శ్వేశ్వరరావు, మహిళా సంఘం నాయకురాలు కె. నాగజ్యోతి, ఎం.నాగలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

సామాజిక ఉద్యమ నేత మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సీఐటీయూ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు బి.సూరిబాబు అణగారినవర్గంలో జన్మించి సామాజిక మార్పు కోసం అసమానతలేని సమాజం కోసం కృషి చేసిన మహనీయులని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు విద్య లేని రోజుల్లో తన భార్య సావిత్రి పూలేకి చదువు చెప్పి కుటీర పాఠశాలలు ఏర్పాటుచేసి బాల బాలికలకు విద్యను బోధింప చేశారన్నారు. బాల్యవాహాలు వ్యతిరేకంగా పోరాటం చేశారనీ, వితంతు వివాహాలను ప్రోత్సహించారని అన్నారు. సామాజిక కార్యకర్త ధారా ప్రసాదు మాట్లాడారు. తోకల సూరిబాబు టి. కృష్ణ కె ఏషియా ఎస్ డి మోదిన్వలి కే మధు పౌలుజి సతీష్ శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుర్గి

అణగారిన వర్గాల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటం భారత సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తి నిస్తుందని శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టుగోవిందరెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారతీయ సమాజంలో సమానత్వం న్యాయం విద్య మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరంగా పోరాడిన వారిలో జ్యోతిరావుపూలే ప్రత్యేక స్థానం పొందారని చెప్పారు. గోవిందరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ఆంజనేయులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పూలేవిద్యను ఆయుధంగా తీసు కొని సమాజాన్ని మార్పు దిశగా నడిపారని చెప్పారు. నేటి యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన జీవితగాథను అధ్యయనం చేసి ప్రజాసేవలో ఆచరించాలని పిలుపునిచ్చారు. నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని పూలే విగ్రహానికి నివాళులర్పించారు.

మాధవ హాస్పిటల్ ఘటనపై సమగ్ర విచారణకు చీఫ్‌విప్ ఆదేశం

ప్రజాశక్తి - వినుకొండ : నూజెండ్ల మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన యాదగిరి లక్ష్మి మృతిపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరపాలని పల్నాడు జిల్లా డిఎంహెచ్‌ఓను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశిం చారు. చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌లో మృతురాలి భర్త యోగయ్య, కుటుంబీకులు చీఫ్‌విప్ జీవి ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు. గత శనివారం కడుపునొప్పితో బాధపడుతూ లక్ష్మి వినుకొండ పట్టణంలోని మాధవ హాస్పిటల్‌కు తీసుకురాగా డాక్టర్ నీలిమ వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోజు సాయంత్రం 4 గంటల వరకు చికిత్స అందించి మందులిచ్చి పంపగా సాయంత్రం ఆ మందులు వేసుకున్న లక్ష్మీ వాంతులతో సొమ్మసిల్లి పడిపోగా వెంటనే ఆసుపత్రికి తీసుకు వచ్చారనీ, వైద్యులు చూసి లక్ష్మి చనిపోయినట్లు నిర్ధారించారని చెప్పారు. స్పందించిన ఆంజనేయులు పల్నాడు జిల్లా డిఎంహెచ్‌ఓతో, వినుకొండ పట్టణ సిఐతో మాట్లాడి సమగ్ర విచారణకు ఆదేశించారు.

లోక్ జనశక్తిపార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

లోక్ జనశక్తి పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, యువ న్యాయవాది జె.విజయ్ కుమార్ స్థానిక పార్టీ కార్యాలయలో నిర్వహించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయన మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోస పద్మభూషణ్‌రామ్ విలాస్ పాశ్వన్‌ఏర్పాటు చేసిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) రెండున్నార దశాబ్దాలుగా భారతదేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు అన్నారు. రామ్ విలాస్ పాశ్వన్ ఎనిమిది సార్లు లోక్ సభకు ఒకసారి రాజ్యసభకు ఎంపికై విపి సింగ్, దేవెగౌడ, ఐకె గుజ్రాల్, వాజ్ పాయ్, మన్మోహన్ సింగ్, మోదీ ఇలా ఆరుగురు ప్రధాన మంత్రుల వద్ద పలు శాఖలకు మంత్రిగా పనిచేసి ఆ శాఖలకే వన్నె తేవటంతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రవర్ణాల్లో పేదలు సామాజిక, రాజకీయ, ఆర్థికాభివృద్ధికి ఆయన ఎంతగానో పాటుపడ్డాడని తెలిపారు. నాయకులు మహంకాళి వెంకట్రావ్, కారుమంచి గంగరాజు, షేక్ ఖాసింపీరా, జి.పవన్ కుమార్, సుభాని, కె. రాబర్ట్ పాల్గొన్నారు.

ఘన నివాళులతో చింతపల్లి కోటేశ్వరరావు అంత్యక్రియలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి

సిపిఎం సిద్ధాంతం పట్ల నిబద్ధత కలిగిన మంచి కమ్యూనిస్టు చింతపల్లి కోటేశ్వరరావు అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు జి రవిబాబు అన్నారు. ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో సిపిఎం సభ్యుడు చింతపల్లి కోటేశ్వరరావు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. శుక్రవారం మాదల గ్రామంలో ఆయన అంతిమయాత్ర సందర్భంగా జరిగిన సంతాప సభలో రవిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ సిపిఎం సిద్ధాంతం పట్ల నిబద్ధత కలిగి పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో జెండా పట్టి ముందు నిలబడిన కమ్యూనిస్టు అన్నారు. వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు ఎవరి సమస్య మీద అయినా ఆందోళనలు పోరాటాలు జరిగేటప్పుడు కచ్చితంగా పాల్గొని ఆ సమస్యల పరిష్కారంలో భాగస్వామి అయ్యే వాడని ఆయన అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ చింతపల్లి కోటేశ్వరరావు స్పిన్నింగ్ మిల్ కార్మికుడిగా సిటీ బస్సు క్లీనర్‌గా వ్యవసాయ కార్మికుడిగా వివిధ వృత్తులు చేసుకుంటూ పేదరికం వెంటాడుతున్నప్పటికీ పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించడంలో ఇతరుల కన్నా ముందు న్నారని ఆయన కొనియాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్య డు పి.మహేష్ మాట్లాడుతూ ఆయన స్ఫూర్తిని కొనసాగి స్తామని అన్నారు. సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య,ఎం హరిపోతురాజు, జడ రాజ్ కుమార్, జి.ఎలిశమ్మ, జి. సురేష్, డి. చిన్న, సురేష్, టి. మస్తాన్రావు, డి.అప్పారావు, బి పెద్దిరెడ్డి, టి.శ్రీనివాసరావు, ఎం.వెంకట రెడ్డి, ఆర్.వెంకటేశ్వరరావు, కె. ప్రభాకర్, పౌరహక్కుల సంఘం నాయకులు వి. ప్రభాకర్ పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

నాయకులు అభిప్రాయాలు తెలుసుకుంటున్న శిఖా బరాలా

డిసిసి అధ్యక్షుని మార్పు కోసం అభిప్రాయాల సేకరణ

ప్రజాశక్తి - మాచర్ల

దేశ సుస్థిరత కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, మతోన్మాధ శక్తులను ఎదిరించటానికి కాంగ్రెస్ బోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే శిఖా బరాలా పిలుపునిచ్చారు. ఎఐసిసి ఆదేశాల మేరకుజిల్లా అధ్యక్షుడు మార్పు గురించి సమా చారం తెలుసుకోవడానికి రాజస్థాన్ నుండి వచ్చిన ఏఐసిసి పరిశీలకులు, శాసన సభ్యురాలు శిఖా బరాలా పార్టీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం మాచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామంద్రారెడ్డి, మండల అధ్యక్షులు, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ నాయకుల అభిప్రాయలను వేర్వేరుగా తెలుసుకున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని నిగ్గదీస్తుందని, ప్రజల పక్షాన పోరాడతామని చెప్పారు. సహా పరిశీలకులు తోట శివనాగేశ్వరవు, ఖుర్శిదా, జిల్లా అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు వంగపాటి నాగరాజు, గాదె పుల్లారెడ్డి, చిమట వెంకటేశ్వర్లు, దొడ్డా శ్రీనివాసరావు, షైక్ నాసర్ వలి, సంకురి రాజారావు మాస్టారు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - మాచర్ల

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (ఏపిఎస్ ఏసిఎస్) సూచన మేరకు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్, పల్నాడు జిల్లా పర్యవేక్షణలో, రీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాచర్ల బస్టాండ్ ప్రాంగణంలో వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిసెంబర్ ఒకటిన వరల్డ్ ఎయిడ్స్ డే పురస్కరించుకొని ఎయిడ్స్‌పై ముందస్తు అవగా హన కార్యక్రమాన్ని మాచర్ల గవర్నమెంట్ హాస్పి టల్ సూప రింటెండెంట్ డాక్టర్ కె.పిచారి, డిపో మేనేజర్ బి. వీరా స్వామి, టిడిపి నాయకులు కె.అనిల్ ప్రారంభించారు. డాక్టర్ కెపిచారి 2017 హెచ్ఐవి యాక్ట్ గురించి వివరించారు. బస్టాండ్‌లోని ప్రయాణికులకు ప్రచార పత్రాలను పంపిణీ చేసి హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన ప్రాధాన్యతను వివరిం చారు. రీడ్స్ టిఐ ప్రాజెక్ట్ మేనేజర్ కోమలి, కౌన్సిలర్ బి. శ్రీను, డాక్టర్ సురేష్, రీడ్స్ టిఐ అవుట్రీచ్ వర్కర్ మౌలాబి, పీర్ ఎడ్యుకేటర్ ఆశా, మస్తాన్‌బి, టి.ఐ సిబ్బంది, కమ్యూనిటీ సభ్యులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు

పల్నాడు జిల్లాను హెచ్ఐవి రహిత జిల్లాగా చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 లో భాగంగా పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో భాగమైన డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి, ఎయిడ్స్(దిశ), హాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నరసరావుపేట ఏపిఎస్‌ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కోసం ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. డాక్టర్ రవి, డిఎల్ ఎటిఓ, హాండ్స్ ఆఫ్ కంపాషన్ డైరెక్టర్ ఆనంద్ బెంజమిన్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ హనుమకుమార్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానీ బాష, డిపో మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ అన్నపూర్ణమ్మ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

తొండపి గ్రామంలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని తొండపి గ్రామంలో సత్తెనపల్లి డిఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. వందమంది పోలీసులు తొమ్మిది బృందాలుగా ఏర్పడి గ్రామంలో సరైన పత్రాలు లేని 31 ద్విచక్ర వాహనాలను ఒక కారు ఒక ఆటోను, గొడ్డలిని ఏడుకర్రలను స్వాధీనం చేసుకున్నామనీ డిఎస్పి హనుమంతరావు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడుతూ తమ పిల్లల్ని జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండాలని అన్నారు. సెల్ ఫోన్లకి డ్రగ్స్‌కి బానిసలుగా మారకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదే అని అన్నారు. ఆయన వెంట సత్తెనపల్లి రూరల్ సిఐ కిరణ్, ముప్పాళ్ల ఎస్ఐ అనిల్‌కుమార్ ఉన్నారు.

మంగళగిరి బిసి సంఘ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కేసన శంకరరావు, మంగళగిరి వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నేతలు, పొన్నూరు నివాలులర్పిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు,

గొప్ప మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే

ప్రజాశక్తి మంగళగిరి

అంటరానితనానికి వ్యతిరేకంగా – కుల వ్యవస్థ నిర్మూలనకు, లింగ వివక్షతకు వ్యతిరేకంగా–మహిళాభ్యుద యానికి, అణగారిన వర్గాల విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన సంఘసంస్కర్త, గొప్ప మానవతావాది మహాత్మ జ్యోతిరావపూలే అని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. శుక్రవారం స్థానిక బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో పూలే వర్ధంతిని ఘనంగి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, కృష్ణాజిల్లా అధ్యక్షులు కె.వి.వి.సత్యనారాయణ, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, శివరామకృష్ణ, పలగాని హరీష్, దానా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిసివై కార్యాలయంలో

స్థానిక బిసివై రాష్ట్ర కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసిఐ నాయకులు తోట శివరాం ప్రసాద్, బి.రమణయ్య, కె.రాజరాజేశ్వరి, ఎ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో

స్థానిక వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో పూలే వర్ధంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి డి.వేమారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పాటుపడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, రూరల్ అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, సంకె సునీత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – పొన్నూరు

స్థానికి వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నాజర్, జిల్లా అధికార ప్రతినిధి యందేటి వెంకటసుబ్బయ్య, మైనార్టీ స్టెల్ నాయకులు షేక్ మౌలాలి , వైఎస్ఆర్ టియు అధ్యక్షులు రుద్రపాటి నాగేశ్వరరావు, ప్రచార విభాగం అధ్యక్షులు తురిమెళ్ళ రాజశేఖర్ , మండల జనరల్ సెక్రటరీ తుపాకులు గోవర్ధన్, ఆర్ఎంపీ డాక్టర్స్ విభాగం అధ్యక్షులు మామిళ్ళపల్లి మోహన్ రావు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గుండా బత్తిన శాంసన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

టిడిపి కార్యాలయంలో

స్థానిక టిడిపి కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి జరిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాజీ సాహెబ్, మాదాల వెంకటేశ్వర్లు , బుర్రు రామారావు, అలపర్తి చంద్రమోహన్, బీసీ సంఘం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సిపిఐ కార్యాలయంలో

స్థానిక సిపిఐ కార్యాలయంలో పూలే వర్ధంతి నిర్వహించారు. ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి రామారావు, గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందకుమార్, బుజ్జి, చిన్న కోటేశ్వరరావు, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విఐటి వైస్‌ఛాన్సలర్‌గా అరుల్మోళివర్మన్

ప్రజాశక్తి – తుళ్లూరు

అరుల్మోళివర్మన్

రాజధాని అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయ నూతన వైస్ చాన్సలర్(ఇన్‌చార్జ్)గా డాక్టర్ పి.అరుల్మోళి వర్మన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన నవంబర్ 21న పదవీ విరమణ చేసిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి నుండి పదవీ బాధ్యతలు స్వీకరించారు. విశిష్ట విద్యా, పరిపాలనా అనుభవంతో అరుల్మోళివర్మన్ విఐటి సంస్థలలో అనేక కీలక నాయకత్వ పదవులలో పనిచేశారు. తన నియామకం గురించి అరుల్మోళి వర్మన్ మాట్లాడుతూ, విఐటి – ఎపి విశ్వవిద్యాల యానికి నాయకత్వం వహించడం గౌరవంగా ఉందని, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి, పరిశోధన, నూతన ఆవిష్కరణలు, సామాజిక అభివృద్ధిని పెంపొందించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ (ఇన్‌చార్జ్)గా నియమించినందుకు చాన్సలర్ డాక్టర్ జి.విశ్వ నాథన్, విఐటి గ్రూప్ వైస్ ప్రెసిడెంట్లు శంకర్ విశ్వనాథన్, డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, డాక్టర్ జి.వి.సెల్వంకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫైర్ సేఫ్టీని పరిశీలిస్తున్న ఎంవిఐ రాఘవరావు

ముమ్మరంగా విద్యాసంస్థల వాహనాల తనిఖీ

ప్రజాశక్తి – తెనాలి

విద్యాసంస్థలకు చెందిన వాహనాల సామర్థ్యాన్ని శుక్రవారం రవాణాశాఖ అధికారులు తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవరావు సారథ్యంలోని బృందం వాహనాల పత్రాలను, డ్రైవర్ల లైసెన్సులను, వాహన ఫిట్‌నెస్, ఫైర్ సేఫ్టీకి పాటిస్తున్న విధానాలు, అత్యవసర ద్వారం, స్పీడ్ నియంత్రణ వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ. రాఘవరావు మాట్లాడుతూ ప్రమాదాల నియంత్రణలో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టినట్లు చెప్పారు. విద్యాసంస్థల వాహనాలకు దాదాపు ఫిట్నెస్ పూర్తయిందని తెలిపారు. వాహనాల నిర్వహణలో విద్యాసంస్థల యాజమాన్యానికి పలు సూచనలు చేసినట్లు చెప్పారు. మోటారు వాహన చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలని హెచ్చరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంవిఐ మధుసూదనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై వడ్డేశ్వరం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి – తాడేపల్లి రూరల్

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. కెరీర్ కౌన్సిలింగ్, గైడెన్స్ సర్వేలో భాగంగా ఎన్‌సిఈఆర్టీ, ఎస్‌సిఈఆర్‌టి సభ్యులు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ శివలక్ష్మి స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఏ విధంగా ఉపయోగ పడతాయో అడిగి తెలుసుకున్నారు. ఎల్లప్పుడూ ఆత్మవిశ్వాసంతో ఉండాలని డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ శివలక్ష్మి విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులకు ఏ విధంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్ ఇస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా జిసిడివో సుజాత, రాష్ట్ర సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ కె.పి.వెంకటసుబ్బయ్య, కౌన్సిలర్ వలివేటి యుగంధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకమాను జోజప్ప, పాఠశాల ఉపాధ్యాయులు కె.శ్రీరామచంద్రరెడ్డి, ఎం.రామచంద్రారెడ్డి, జె.ఎన్.వి.శాంత, సుబ్బలక్ష్మి, బి.రాజేశ్వరి, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కుల అందజేత

ప్రజాశక్తి – పొన్నూరు

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర

కుటుంబానికి అండగా ఉండాల్సిన వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినప్పుడు, అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పేర్కొన్నారు. పొన్నూరు మండలంలోని లబ్ధిదారులు చింతలపూడి గ్రామానికి చెందిన దొరెడ్ల సుజాత, పెదపాలెం గ్రామానికి చెందిన అయినంపూడి రాఘవమ్మ,వల్లభరావు పాలెంకు చెందిన నన్నపనేని వరుణ్ కుమార్, పొన్నూరు పట్టణంలోని లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన కూటమి ప్రభుత్వానికి, పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మరియు మండల కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ఉపాధి హామీతో రైతులకు చేయూత

ప్రజాశక్తి – ఫిరంగిపురం

ఉపాధి హామీ పథకంతో రైతుల పంట పొలాల్లో పనులకు ప్రభుత్వం ద్వారా పూర్తి చేయూత నందిస్తుందని డ్వామా పీడీ మండల ప్రత్యేక అధికారి శంకర్ అన్నారు. మండలంలో జరుగుతున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా అమీనాబాద్, వేములూరిపాడు, రేపూడి, నుదురుపాడు గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ప్రత్యేక అధికారి శంకర్ మాట్లాడుతూ రైతులకు అమలవుతున్న వివిధ రకాల పథకాలు గురించి రైతులకు వివరించారు. అదేగాక పాడి పశువులకు ఆహారంగా పచ్చగడ్డి, ఎండు వరిగడ్డి వంటి పెంపకాలకు ప్రభుత్వం పూర్తి చేతునిస్తుందని పంట పొలాలు పక్కనే బోధి కాలువలు పూడికతీత, పిచ్చి మొక్కలు తొలగింపు వంటి పనులకు ఉపాధి హామీ పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా గుంటూరు నుంచి విచ్చేసిన వ్యవసాయ సహాయ సంచాలకులు మోహన్‌రావు మాట్లాడుతూ ప్రత్తి, వరి రైతులకు ప్రభుత్వం సూచించిన గిట్టుబాటు ధరలకే ప్రభుత్వానికి అమ్ముకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న వివిధ కార్యక్రమాల ప్రాముఖ్యతను గురించి రైతులకు తెలియజేశారు. పీఎం కిసాన్ వంటి పథకాలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జె. ప్రసాదరావు, ఏఇఒ షేక్ సుభాని, గ్రామ వ్యవసాయ సహాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, తేజస్విని, సాంబశివరావు, రైతులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి – పెదకాకాని

పేదలకు వరం సిఎం సహాయ నిధి అని ఎమ్మెల్యేల ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి బాధపడుతూ, మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13,04,758 రూపాయలను ఆయా బాధితులకు ఎమ్మెల్యే నరేంద్ర శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు తెనాలి కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి తెనాలి

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక శుక్రవారం తెలిపారు. మొత్తం 17 అంశాలతో రూపొందించిన అజెండాపై చర్చ ఉంటుందని సభ్యులు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.

ఆశాజనకంగా పసుపు ధరలు

ప్రజాశక్తి – దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్లో పసుపు ధరలు శుక్రవారం పెరిగాయి. వారం రోజుల నుండి మందకొడిగా ఉన్న ధరలు అకస్మాత్తుగా పెరగడంతో రైతులు వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ధరలు క్వింటా కొమ్ములు కనిష్ఠ ధర 9000 గరిష్ట ధర 12700 సగటు ధర12,500 దుంపలు కనిష్ట ధర 9300 గరిష్ట ధర 12190 సగటు ధర 12190 రూపాయలు కాగా శుక్రవారం ధరలు కొమ్ములు దుంపలు ఒకే ధర పలికాయి కనిష్ట గరిష్ట సగటు ధరలు 12900 పలికాయి.

ఐతానగర్‌లో దోమల నియంత్రణ ర్యాలీ

ప్రజాశక్తి – తెనాలి

స్థానిక ఐతానగర్ వై.వి.ఆర్.కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మలేరియా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటిని సందర్శించి దోమల లార్వా పెరుగే అవకాశం ఉన్న మూలాలను తొలగించారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ డి.సుభాష్ రమాదేవి మాట్లాడుతూ నీటి నిలువ లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవగాహనతోనే దోమల నిర్మూలన సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎస్‌యుఓ ఎస్.ఉమాకాంత్, సిబ్బంది ఎ.బాలచంద్రమౌళి, షేక్ నవీద్, ఎస్.శరత్ బాబు, వి.అనిత, కె.అనసూయ, లక్ష్మీనారాయణ, కె.ఊరియాపాల్, కె.శిరీష పాల్గొన్నారు.

30 నుంచి ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి – పొన్నూరు

పొన్నూరు మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఈ నెల 30వ తేదీ నుంచి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎం ఈఓ రాజు శుక్రవారం తెలిపారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. పురుషుల క్రికెట్ పోటీలు, మహిళల త్రో బాల్ పోటీలు జరుగుతాయన్నారు. క్రికెట్ పోటిలలో ప్రతి జట్టులో రిజర్వ్‌తో కలిపి 16 మంది, త్రో బాల్ పోటీలకు రిజర్వ్‌తో కలిపి 12 మంది ఉండాలన్నారు. 29వ తేదీలోపు నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కెవిఎస్ లక్ష్మణరావు తదితరులు

7న భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు డిసెంబర్ 7న ఉదయం 9.30 గంటలకు బ్రాడీపేట 2/6లోని యుటిఎఫ్ ఆఫీసులో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెవిఎస్ లక్ష్మణరావు తెలిపారు. దీనిలో రిసోర్స్‌పర్సన్‌లుగా రాష్ట్రస్థాయి విషయనిపుణులు ఆర్.శివనాగేశ్వరరావు, కె.కృష్ణసాయి, బుద్ధా శ్రీనివాస్, అగస్థ ఫౌండేషన్ నుండి నరేష్‌బాబు వ్యవహరిస్తారన్నారు. కావున ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యాయులు అందరూ హాజరు కావాలని అన్నారు. ఆసక్తి ఉన్న వారు 8309965083, 9000453600, 9703579996 నంబర్లను సంప్రదించి తెలియజేయాలన్నారు.పోస్టర్ ఆవిష్కరణలో టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, టి.ఆర్.రమేష్, ఎస్‌ఎం.సుభాని, గురవయ్య, ఇ.అనిల్‌కుమార్, షేక్.రెహ్మాన్, శివపూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో సెక్రటరీ, ప్రిన్సిపాల్

ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ జెసి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ సంస్థలు ఎఫ్టానిక్స్, జెఎస్‌డబ్ల్యూ, సూర్యటెక్ సొల్యూషన్స్ కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 30 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జె.జగదీష్ కె.మద్దినేని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వివిధ హోదాల్లో వార్షికంగా రూ.5.5 లక్షల ప్యాకేజితో నియమితులు అవుతారని, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ.10వేలు స్టైఫండ్ అందుకుంటారన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

మాట్లాడుతున్న మేయర్

గుంటూరు గాంధీ సేవలు శ్లాఘనీయం

ప్రజాశక్తి-గుంటూరు

ఆగర్భ శ్రీమంతుడైనప్పటికీ జాతిపిత మహాత్మా గాంధీ ఆదర్శాలను, వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని జీవితాంతం స్వచ్ఛభారత్ సేవలలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలతో తరించిన వట్టికూటి వెంకటసుబ్బయ్య గుంటూరు గాంధీ అందరికీ ఆదర్శమని నగర మేయర్ కోవెలమూడి నరేంద్ర అన్నారు. వట్టికూటి వెంకటసుబ్బయ్య 24 వర్ధంతి సందర్భంగా స్థానిక లక్ష్మీపురం మెయిన్ రోడ్డులోని ఆయన విగ్రహానికి ఉదయం మాజీ మంత్రి డొక్కా మాణిక్యప్రసాద్, వట్టికూటి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక స్తంభాలగరువు మహాప్రస్థానంలో ఆయన విగ్రహానికి మేయర్ మహాప్రస్థానం సేవా సమితి సభ్యులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గీ సందర్భంగా జరిగిన సభకు మహాప్రస్థానం సేవా సమితి అధ్యక్షులు వెలగపూడి లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలలో నైతిక విలువలు పెంచేందుకు ప్రభుత్వాలు వెంకటసుబ్బయ్య లాంటి త్యాగధనుల జీవితాలను పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాలని కోరారు. కార్యక్రమంలో దాసరి హనుమంతరావు, నూతలపాటి తిరుపతయ్య, నన్నపనేని శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై గ్రామీణులు శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అన్నారు. నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి.నారాయణ ఆదేశాల మేరకు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం నుండి గ్రామంలో పారిశుధ్యం, పరిసరాల శుభ్రత వంటి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం విలేజ్ హెల్త్ క్లినిక్ లో గ్రామ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న వ్యాధి నిరోధక టీకాలు వివరాలు తెలుసుకుని గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు విధిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని, సాంప్రదాయ ఆహారం తీసుకోవాలని పరిసరాల, వ్యక్తిగత శుభ్రత పాటించాలని గ్రామస్తులకు సూచించారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : డిఇఒ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చదువులో వెనుబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దాలని డిఇఒ ఎల్. చంద్రకళ ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం డిఇఒ ఈపూరు, రొంపిచర్ల మండలాల లోని పలు జిల్లా పరిషత్ హైస్కూల్స్‌ను, ఈపూరు కెజిబివి లను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పాఠశాల లోని విద్యార్థుల ఎస్ఏ వన్ బుక్ లెట్ ను, మార్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వచ్చే నెల 5 న జరిగే మెగా పేటియంకు విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యే విధంగా చూసుకుని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రగతి నివేదికను తెలియజేయాలన్నారు. పాఠశాలలో అమలవు తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. 10 తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికను అమలు చేయాలన్నారు. పాఠశాలకు సక్రమంగా రాని విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి సక్రమంగా పాఠశాలకు పంపేలా చూడాలన్నారు.

నరసరావుపేట పాండురంగ నగర్‌లో పర్యటిస్తున్న కమిషనర్

ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉంటే నోటీసులు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీస్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం విజయపురి కాలనీ, పాండురంగ నగర్, ఇన్నర్ రింగ్‌రోడ్, ఆర్టీసి కాలనీ, ఐపిడి కాలనీ, పొన్నూరు రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకోక పోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పలు ఫిర్యాదులు కూడా అందుతున్నాయన్నారు. వార్డ్ సచివాలయాల వారీగా అపరిశు భ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి, యజమానులకు శుభ్రం చేసుకోవాలని నోటీసులు అందించాలని ఆదేశించారు. అలాగే ఎస్‌ఎస్‌ల వారీగా కేటాయించిన ట్రాక్టర్ల ద్వారా డివిజన్లలో రోడ్ల పక్కన చెట్ల కొమ్మలు, డివైడర్లపై చెత్త తొలగించాలన్నారు. ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి, అపరాధ రుసుం విధించాలని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. పాండురంగ నగర్ సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణం చేస్తున్న భవనాన్ని గమనించి, ప్లానింగ్ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసి, తక్షణం

నోటీసులు ఇచ్చి, చట్టపరంగా తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభివద్ధి పనులను పరిశీలించి, నూతనంగా ఏర్పాటు చేసే రోడ్లు ఎండ్ టు ఎండ్ ఉండేలా ప్రతిపాదనలు ఉండాలని, డ్రైన్ల నిర్మాణం చేసిన అనంతరమే రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.పర్యటనలో డిఈఈ రమేష్‌బాబు, ఇంజి నీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త

నివాళి అర్పిస్తున్న డిఆర్‌ఒ, ఇతర అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త అని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి అన్నారు. పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. అధికారులు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ మాట్లా డుతూ సమాజ సంస్కరణలలో అగ్రగామి, భారతీయ సామాజిక న్యాయ ఉద్యమానికి వైతాళి కుడైన మహాత్మా జ్యోతిరావు గోవింద్రావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని పూణేలో జన్మించారని, చిన్న వయసులోనే అణగారిన వర్గాల స్థితిగతులు ఆయనను కదిలించాయని, చదువుపై ఆసక్తితో ముందుకు సాగిన ఆయన, సమాజంలో విద్యే సమానత్వానికి అసలు మూలం అని గుర్తించారన్నారు. 1848లో పూలే భార్య సావిత్రీబాయిపూలేతో కలిసి భారతదేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి, మహిళా విద్యకు కొత్త యుగానికి శ్రీకారం చుట్టారని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, తదితరులు పాల్గొన్నారు.

సుమేధా హైస్కూల్లో ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులకు ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ఆవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యభారతి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ కాకాని పృధ్వీరాజ్ పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉంటేనే చదువులో ప్రతిభ కనబరుస్తారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎక్సర్‌సైజులు చేయిస్తున్న ఆరోగ్యభారతి ప్రతినిధి

12న అంగన్వాడీల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డిసెంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. శుక్రవారం ప్రాజెక్ట్ కార్యాలయంలో యుడిసి సుబ్బారావుకు, సెక్టార్ మీటింగ్‌లో గుంటూరు సిడిపిఒ అరుణకుమారికి యూనియన్ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 42 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, టిఏ, డిఏ బిల్లులు సకాలంలో ఇవ్వాలని, సెంటర్ నిర్వాహణ కోసం ప్రభుత్వం ఇస్తానన్న సెల్‌ఫోన్లు వెంటనే ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని, ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఓ.రోజమ్మ, నగర ప్రధాన కార్యదర్శి ఎస్.కె.అస్మత్, తార, టి.రాధ, భాగ్యరేఖ, ధనలక్ష్మి, మీనాక్షి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు